




# అన్నదాత ఇంట సిరుల పంట

## మీనాక్షి సీడ్స్



## తెలంగాణ సీడ్స్, పెస్టిసైడ్స్ అధినేత గూడెపు నాగరాజు



**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి**

రైతు ఇంట సిరుల పంట కురిపించాలంటే మ్యాక్స్ సీడ్స్ వారి మీనాక్షి మిరప విత్తనాలను వాడాలని తెలంగాణ సీడ్స్, పెస్టిసైడ్స్ అధినేత నాగరాజు అన్నారు. గురువారం ఖమ్మం జిల్లా తల్లాడ మండలం వెంకటా పురం గ్రామంలో మ్యాక్స్ సీడ్స్ వారి మీనాక్షి మిరప విత్తనాలు సాగుచేసిన వ్యవసాయ క్షేత్రాన్ని వారు సందర్శించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన వందలాదిమంది రైతుల సమక్షంలో తెలంగాణ సీడ్స్ పెస్టిసైడ్స్ సంస్థ అధినేత నాగరాజు మాట్లాడుతూ.. వైరస్ బారి నుండి తట్టుకునేందుకు తమ కంపెనీ మార్కెట్లోకి విడుదల చేసిన మీనాక్షి మిరప విత్తనాలు తిరుగులేని దిగుబడును సాధిసు ‍్తన్నాయని అన్నారు.రైతులకు అత్యధిక రాబడి కి కృషి చేస్తున్నాయని అన్నారు. చీడపీడను తట్టుకొని భారీగా కొమ్మలతో పెరిగి కొమ్మలన్నీ విపరీతమైన కాయలతో నిండి ఉన్నాయని ఆయన సూచించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. తెలంగాణ సీడ్స్ అధినేత నాగరాజు గత పాతికేళ్లుగా రైతులతో మమేకమై రైతులకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేస్తున్నారని అభినం దించారు. ఈ సందర్భంగా మాక్స్ సీడ్స్ వారి మీనాక్షి మిరప విత్తనాలను సాగుచేసిన ఇద్దరు ఆదర్శ రైతులు షేక్ మౌలాలి, షేక్ సైదాను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం రైతులకు మంచి విందు భోజనం ఏర్పాటు చేశారు.

### మీనాక్షి మిర్చి సాగు ప్రదర్శన గ్రాండ్ సక్సెస్...

గురువారం తల్లాడ మండలం వెంకటాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన మ్యాక్స్ సీడ్స్ వారి మీనాక్షి వ్యక్తి సాగు వ్యవసాయ క్షేత్ర పర్యటన గ్రాండ్ సక్సెస్ అయింది. ఈ ప్రదర్శనకు తల్లాడ మండలం తో పాటు జూలూరుపాడు వైరా కొనిజర్ల కామేపల్లి కారేపల్లి తదితర మండలాలకు చెందిన వందలాది మంది రైతులు నర్సరీ నిర్వాహకులు డీలర్లు తరలివచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీనాక్షి సీడ్స్ రకం విత్తనాలు మిర్చి పంటలో నాణ్యమైన దిగబడిస్తున్నాయని అన్నారు. తట్టుకొని వైరస్ తీగులను సమర్ధవంతంగా ఎదుర్కొనే సత్తా మీనాక్షి సీడ్స్ ఉందని వారి ఈ సందర్భంగా తెలిపారు చెట్టుకు వచ్చిన పూత, కాత ను ప్రదర్శిస్తూ రైతులు వారి అభిప్రాయం తెలియజేశారు నమ్మకంగా దిగుబడులు ఇచ్చే ఈ రకాన్ని సాగు చేసుకోవచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సీడ్స్ పెస్టిసైడ్స్ సంస్థ అధినేత గూడెపు నాగరాజు, రైతు మౌలాలి, పేస్ సైదా, ,మ్యాక్స్ ఏరియా మేనేజర్ నారాయణ రావు మార్కెటింగ్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, వీర, వినోద్ కుమార్, పవన్, వినోద్, హరి, ముఖ్యమైన రైతులు ఎస్.కె మౌలాలి, పోలపల్లి,కోటేశ్వరావు, ఉప్పర్ల సాంబ శివరావు, ఎస్కె మీరా సాహెబ్,నీలవెల్లి వెంకటేశ్వర్లు, ఎస్కె జానీ మియా, ఎస్.కె చాంద్ పాషా, మస్తాన్ అలీ, మరియు నర్సరీ మిత్రులు దేవి భక్తుని రాజారావు, గంగాధర కోటయ్య కోడూరు లక్ష్మీనారాయణ కోడూరు వెంకటనారాయణ, గోరింట్ల సాయి, దైవభక్తిని శ్రీకాంత్, తదుర్లు రైతులు పాల్గొన్నారు.




